IndiaFirst
LIFE INSURANCE

**Publication: Eenadu** **Date: Wednesday, 4th March, 2015**

**Edition: Bangalore**

ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్

# కొత్త ఎండీ, సీఈఓగా విశాఖి



ఈనాడు, హైదరాబాద్: ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కొత్త ఎండీ, సీఈఓ బాధ్యతలను ఆర్.ఎం.విశాఖ చేపట్టనున్నారు. ఆంధ్రా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా కలసి యూకేలోని లీగల్ అండ్ జనరల్ అనే రిస్క్, వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీతో నెలకొల్పిన ఈ ప్రైవేటు రంగ జీవిత బీమా కంపెనీ ఎండీ, సీఈఓ పదవి గత కొంతకాలంగా ఖాళీగా ఉంది. ఆ స్థానంలో ఆర్.ఎం.విశాఖ నియమితులయ్యారు. ఆర్థిక సేవల రంగంలో పాతికేళ్ల అనుభవం ఉన్న ఆమె గతంలో ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ముఖ్య వ్యాపారాధికారిగా పనిచేశారు. ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా స్పందిస్తూ దేశవ్యాప్త బీమా కంపెనీగా ఎదిగేందుకు తమ కంపెనీకి అవకాశం ఉందని, 6000కు పైగా భాగస్వామ్య బ్యాంకు శాఖలు ఉండటం దీని ప్రత్యేకతని అభివర్ణించారు. ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ సెప్టెంబరు 30, 2014 నాటికి 27 లక్షల బీమా పాలసీలు విక్రయించింది. రూ.7,500 కోట్ల నగదు ఆస్తులను నిర్వహిస్తోంది.